మాజీ మంత్రికి ఆహ్వానం

మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న అశ్రమ పీఠాధిపతి

ఝరాసంగం, మే 8 : మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమంలోని శనైశ్చర జయంతి ఉత్సవాలకు రావాలంటూ మాజీ మంత్రి హరీశ్‌రావుకు అశ్రమ పీఠాధిపతి సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ అహ్వానపత్రాన్ని అందజేశారు. గురువారం హైదరాబాద్‌లోని నివాస గృహంలో హరీశ్‌రావును కలిశారు. ఈ నెల 27న స్థానిక ఆశ్రమంలోని శనైశ్చర స్వామి జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, తప్పకుండా హాజరుకావాలని ఆహ్వాన పత్రాన్ని పీఠాధిపతి సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్ కోరారు. మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ కర్పొరేషన్ చైర్మన్ భిక్షపతి తదితరులు ఉన్నారు.

ప్రమాదబీమా చెక్కు అందజేత

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

హత్నూర, మే 8 : బీఆర్ఎస్ చేపట్టిన సభ్యత్వ నమోదులో క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకున్న వ్యక్తి మృతిచెందడంతో పార్టీ మంజూరు చేసిన రూ.2 లక్షల చెక్కును గురువారం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి బాధిత కుటుంబీకులకు అందజేశారు. హత్నూర మండలం సాదుల్లానగర్ గ్రామానికిచెందిన చెక్కల ప్రభు ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులోపడి మృతిచెందాడు. దీంతో ఆయన బీఆర్ఎస్ క్రియాశీలక సభ్యత్వ నమోదుచేసుకోవడంతో పార్టీ తరపున మంజూరైన చెక్కును మృతుడి భార్య రంగమ్మకు ఎమ్మెల్యే అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు భాస్కర్ గౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దాడిని నిరసనగా జర్నలిస్టుల ధర్నా

సంగారెడ్డి కలెక్టరేట్, మే 8 : సాక్షి ఎడిటర్ ఆర్ ధనుంజయరెడ్డి నివాసంపై ఆంధ్రప్రదేశ్ పోలీసుల దాడిని నిరసిస్తూ వివిధ జర్నలిస్టు యూనియన్ల ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి ఏపీ పోలీసుల తీరును ఖండించారు. వివిధ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని ఏపీ పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, వివిధ సంఘాల నాయకులు ప్రభు, సిద్దిక్, డేవిడ్, శ్రీనివాస్, నాగరాజ్, శివస్వామి, భీంరాజు, సుధీర్ గౌడ్, భీంరావు, హరి, సంతోష్, సందీప్, బాలప్రసాద్, శివప్రసాద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

సుల్తాన్‌పూర్ సర్వేనెంబర్ 381లో అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న అధికారులు

అమీన్‌పూర్ మే 8 : అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని సుల్తాన్‌పూర్ సర్వేనంబర్ 381 ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టడంతో మున్సిపల్ అధికారులు రెవెన్యూ తహసీల్దార్ ఆధ్వర్యంలో గురువారం కూల్చివేతలు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేపడితే కూల్చివేతలతో పాటు చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ప్రస్తుతం సర్వే నెంబర్ 381 లో నిర్మిస్తున్న నిర్మాణ దారులను గుర్తించి కేసు నమోదు చేస్తామని అన్నారు. సుమారుగా 12 కట్టడాలను కూల్చివేశామని తెలిపారు.ఈ కూల్చివేతల్లో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి టౌన్ ప్లానింగ్ అధికారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎండు గంజాయి స్వాధీనం

సంగారెడ్డి, మే 8 : పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గురువారం హైదరాబాద్‌కు చెందిన ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు వాహన తనఖీలు చేపట్టారు. ఎండు గంజాయి 20.6 కిలోలతో జహీరాబాద్ వైపుగా వెళ్తున్న వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, ఎండు గంజాయి రవాణా చేస్తున్నట్లు గుర్తించి నానో కారు ఒక వ్యక్తిని అరెస్టు చేసి న్యాయమూర్తి ముందు హాజరు పర్చి జైలుకు తరలించినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ నజీర్ పాషా తెలిపారు. నిందితుడిని విచారించగాభద్రాచలం నుంచి 20.6 కిలోల ఎండు గజాయిని మహారాష్ట్రకు రవాణా చేస్తున్నామని ఎక్సైజ్ అధికారులకు వివరించారు. జలాలుద్దీన్ సిద్దికి, అహ్మద్ హుస్సేన్ సిద్దికి, పొలేనగర్ పండరీపూర్ ఔరంగబాద్ మహారాష్ట్రకు చెందిన వారని విచారణలో తెలిపారని ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

106 కేజీల గంజాయి స్వాధీనం

పటాన్‌చెరు, మే 8 : పటాన్‌చెరులో 106. 2 కేజీల గంజాయిని పటాన్‌చెరు పోలీసులు పట్టుకున్నారు. పటాన్‌చెరు సీఐ వినాయక్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ముత్తంగి ఔటర్ రింగ్‌రోడ్డు జంక్షన్ వద్ద నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో రెండు కార్లలో గంజాయి పట్టుబడింది. నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ప్రాథమికంగా వారు చత్తీస్‌గఢ్ నుంచి మహారాష్ట్రకు గంజాయిని తరలిస్తున్నారు. ముత్తంగి ఓఆర్ఆర్‌పై పోలీసులు పట్టుకొని నిందితులను పోలీస్‌స్టేషన్ తరలించారు. కేసులో మరికొందరి పాత్ర ఉన్నందున్న పూర్తి స్థాయి దర్యాప్తు చేసిన తర్వాత వివరాలు తెలుపుతామని పోలీసులు తెలిపారు.

భెల్ గేట్లు మూసివేత

రామచంద్రాపురం,మే 8 : బీహెచ్ఈఎల్ పరిశ్రమ పరిసరాల్లోని వివిధ గేట్లను మూసివేస్తున్నామని గురువారం భెల్ పరిశ్రమ యజమాన్యం ఒక సర్క్యూలర్‌ని విడుదల చేసింది. బీహెచ్ఈఎల్‌కి సంబంధించిన మెయిన్ చెక్‌పోస్ట్‌ని రాత్రి 11.30 మూసి ఉదయం 5గంటలకు తెరుస్తారు. హెచ్ఐజీ జడ్పీ హెచ్ఎస్ గేట్, ఎల్ఐజీ గేట్, ఎంఐజీ నెహ్రూ పార్క్ గేట్‌లను ఉద యం 8.30గంటల నుంచి మధ్యాహ్నం 2.30 వరకు సాయంత్రం 5.30గంటల నుంచి ఉదయం 5.30గంటల వరకు మూసివేస్తారు. సీఐఎస్ఎఫ్ బ్యారక్ రోడ్డు, మ్యాక్‌సొసైటీ, ఎంఐజీ బుధవారం సంతా, శ్రీనివాస్‌టాకీస్ గేట్‌లను పూర్తిగా మూసివేస్తున్నారు. హెజ్ఐజీ సుందరవనం పార్క్ గేట్ మాత్రమే తెరిచి ఉంటుందని భెల్ మేనేజ్‌మెంట్ వెల్లడించింది. అంబులెన్స్, ఫైర్ సర్వీస్‌లు వెళ్లడానికి మాత్రం మినహాయింపు ఇచ్చింది. భెల్ మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయంతో స్థానిక ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సెక్యూరిటీ రిజెన్స్ పేరుతో భెల్ మేనేజ్‌మెంట్ ప్రజలకు రవాణా సౌకర్యం లేకుండా ఇబ్బంది పెడుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాలల్లో తప్పనిసరిగా మరుగుదొడ్లు నిర్మించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

అధికారుల సమీక్షలో కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, మే 8: జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా మరుగుదొడ్లు నిర్మించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మిషన్ భగీరథ, విద్య, వైద్య ఆరోగ్య మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సెలవుల నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. మరుగుదొడ్లు లేని అన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లను నెల రోజుల్లో నిర్మించాలన్నారు. 40 మంది బాలురు ఒక మరుగుదొడ్డి, 30 మంది బాలికలకు ఒక్కొక్కటి చొప్పున మరుగుదొడ్లను నిర్మించాల్సిందే అని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో వంట గది, ప్రహరీ నిర్మాణం చేయాలన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు పూర్తి చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు మిషన్ భగీరథ నీరు విధిగా సరఫరా జరగాలన్నారు. వివిధ దశల్లో ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. ఆయా పనులను పూర్తి చేసేందుకు అధికారులు వచ్చిన సమయంలో సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల భవనాలను నిర్మించాలన్నారు. సీడీపీవోలు సూపర్‌వైజర్లతో సమీక్ష నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జడ్పీ సీఈవో జానకీరెడ్డి, డీపీవో సాయిబాబా, డీఆర్డీఏ పీడీ జ్యోతి, వైద్యాధికారి డాక్టర్ గాయత్రీ దేవి, డీఈలు, ఏఈలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

93వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

నల్లవల్లిలో డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా రిలే నిరాహారదీక్ష చేస్తున్న ఆందోళనకారులు

గుమ్మడిదల, మే 8 : డంపింగ్‌యార్డు వస్తే బతుకు ఆగమైతాయని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రెండు గ్రామాల ప్రజలు రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారు. గుమ్మడిదల మండంలోని నల్లవల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ సమీపంలో ఏర్పాటు కాబోతున్న డంపింగ్‌యార్డు(ఎంఎస్‌డబ్ల్యూ)కు వ్యతిరేకంగా గురువారానికి 93వ రోజుకు చేరుకున్నాయి. ఆందోళనకారులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బంధువుల పెండ్లి లు, శుభకార్యాలయాలు ఉన్నా అన్ని వదులకొని డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్నాం.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. జాప్యం చేయకుండా డంపింగ్‌యార్డును రద్దు చేసి ఇక్కడి గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలు రైతు జేఏసీ నాయకులు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ సత్యానారయణ

వట్‌పల్లి, మే 8 : రైతులకు నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలని ఫర్టిలైజర్ డీలర్లకు ఏడీఏ సత్యనారాయణ సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఫర్టిలైజర్ డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్ల సకాలంలో లైసెన్సులు రెన్యూవల్ చేసుకోవాలన్నారు. రైతులకు ఎట్టి పరిస్థితుల్లో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలన్నారు. కొనుగోలు చేసిన వాటికి రసీదు తప్పని అందించాలని తెలిపారు. క్రయవిక్రయాలకు సంబంధించిన రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్‌రెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

చౌటకూర్, మే 8 : మండలంలోని పోసానిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ అనుదీప్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుత యాసంగి సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తుండటంతో సమయానికి తూకం వేయడం లేదన్న ఫిర్యాదుల దృష్ట్యా తహసీల్దార్ ఆకస్మికంగా సందర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని కాంటా చేసే విషయంలో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా.. అంటూ ఆరా తీశారు. కాంటాను పరిశీలించి, స్థానిక రైతులతో మాట్లాడారరు. కొనుగోలు కేంద్రాల వద్ద తప్పనిసరిగా తాగునీరు, నీడ వంటి సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ఏ రోజుకు ఆ రోజూ రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని తూకం వేసి వెంట వెంటనే రైస్ మిల్లులు, గోదాములకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ఖాళీ సంచుల సరఫరాలో ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.

ఇందిరమ్మ మోడల్ హౌస్ సిద్ధం

మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో ప్రారంభానికి సిద్ధమైన మోడల్ హౌస్

జిన్నారం, మే 8 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మొదటి మోడల్ హౌస్ నిర్మించారు. ఇందిరమ్మ మోడల్ ఇండ్లను వేదన్ ఇన్ఫ్రా, ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ తరపున నిర్మిస్తున్నామని వ్యవస్థాపక సీఈవో మల్లికార్జున రావు పేర్కొన్నారు. తెలంగాణలో ఫైలట్ ప్రాజెక్టు కింద ప్రతి జిల్లాకు ఆరు మోడల్ ఇండ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. మోడల్ ఇంటి నిర్మిణాన్ని ప్రజలు పరిశీలించాలన్నా రు. పేద, బలహీన వర్గాల ప్రజలకు కేవలం రూ.5లక్షల లోపు నిర్మించి వారి కలల సౌధా న్ని నిజం చేస్తామన్నారు.

మృతిచెందిన చేపల పరిశీలన

చెరువు పరిసరాలను పరిశీలిస్తున్న అధికారులు

హత్నూర, మే 8 : హత్నూర మండలం దౌలాపూర్ చెరువులో అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన చేపలను తహసీల్దార్ ఫర్వీన్‌షేక్ గురువారం పరిశీలించారు. చెరువులో స్థానిక మత్స్యకారులు చేపలు పెంచుతూ ఉపాధిపొందుతున్నారు. ఒక్కసారిగా వేలసంఖ్యలో చేపలు మృతిచెందడంతో ఆర్థికంగా నష్టపోయినట్లు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఎండవేడికి చేపలు మృతి చెందాయా.. లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనేదానిపై పూర్తిస్థాయిలో విచారించనున్నట్లు తెలిపారు. ఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మజార్‌అలీ, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా

లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, మే 8 : అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు దవఖానల్లో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఎంతో భరోసానిస్తుందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో న్యాల్‌కల్ మండలం మిర్జాపూర్ (బి) గ్రామానికి చెందిన ఇస్మాయిల్‌కు మంజూరైన రూ. 2 లక్షల చెక్కులను అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు ఇమ్రాన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలన

హత్నూర ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న సీఈవో జానకిరెడ్డి

హత్నూర, మే 8 : హత్నూర మండల ఎంపీడీవో కార్యాలయాన్ని గురువారం జడ్పీ సీఈవో జానకిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా హత్నూర మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రభుత్వం నుంచి మంజూరైన నిధుల వినియోగం తదితర అంశాలకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలని సంక్షేమ పథకాలను సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అడిషనల్ డీఆర్డీఏ బాల్‌రాజ్ మండలంలోని ఉపాధిహామీ పథకంలో చేపడుతున్న పనులపై ఆరాతీశారు. ఉపాధికూలీలకు రూ. 300 దినసరి కూలీ డబ్బులు చెల్లించేలా పనులు చేపట్టాలన్నారు. ఎంపీడీవో శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో మహిళ మృతి

జహీరాబాద్, మే 8 : విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి చెందిన సంఘటన న్యాల్‌కల్ మండలంలోని ఖలీల్‌పూర్‌లో గురువారం ఉదయం చోటుచేసుకుంది. హద్నూర్ ఎస్సై చల్ల రాజశేఖర్ కథనం ప్రకారం.. జహీరాబాద్ మండలంలోని కాశీంపూర్‌కు చెందిన భాగ్యలక్ష్మి(35) మూడు రోజుల కింద న్యాల్‌కల్ మండలంలోని ఖలీల్‌పూర్ గ్రామంలోని మేనమామ ఇంటికి వచ్చింది. గురువారం ఉదయం ఉతికిన బట్టలను ఆరవేసేందుకు ఇంటి పక్కనే ఉన్న వైరుపై వేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి కింద పడిపోయింది. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ వైద్యులు పరిక్షించగా, అప్పటికే మృతి చెందినట్లు తెలిపా రు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రేషన్ కార్డు జారీలో కొత్త సమస్యలు

నవభారత్ నిర్మాణ్ యువసేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇందూరి మోహన్

పుల్కల్,మే 8 : కొత్త రేషన్ కార్డు జారీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నట్లు నవభారత్ నిర్మాణ్ యువసేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇందూరి మోహన్ అన్నారు.360 డిగ్రీ సాఫ్ట్ వేర్ పేరిట తిరస్కరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పుల్కల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వేలాది మంది ప్రజలు కొత్త రేషన్ కార్డుల కోసం, అందులో చేర్పు,మార్పుల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. రేషన్ కార్డు ల జారీ ప్రక్రియకు దరఖాస్తుల స్వీకరణతో పాటు ఆమోదించే ప్రక్రియ ప్రారంభించింది. 360 డిగ్రీ పేరుతో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆధార్ కార్డు పూర్తిగా స్కాన్ చేయడంతో అందులో కారు, ఇల్లు, ప్లాట్లు, ఉన్న స్పష్టంగా తెలియడంతో ఆదాయ వనరులు ఎక్కువగా ఉన్నాయన్న నేపంతో అధికారులు వారిని తిరస్కరణ జాబితాలో ఉంచుతున్నారు. దీంతో వారికి కార్డులు పొందే అవకాశాలు లేకుండా పోతున్నాయి. ఇలాంటి నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మార్చి అందరికీ కొత్త కార్డులు మంజూరయ్యేలా చూడాలని ఇందూరి మోహన్ డిమాండ్ చేశారు.

యువ వికాసానికి బ్యాంకర్లతో భేటీ

సమావేశంలో మాట్లాడుతున్న బ్యాంక్ అధికారులు

అందోల్, మే 8 : అర్హులైన ప్రతి ఒక్కరికీ యువవికాసం పథకం అందుతుందని ఎంపీడీవో రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి అన్నారు. గురువారం యువ వికాసానికి లబ్ధిదారుల ఎంపికపై మండల స్థాయి బ్యాం కర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత కల్గిన ప్రతి ఒక్కరినీ గుర్తించి ఎంపిక చేయాలన్నారు. కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి సోమనారాయణ పాల్గొన్నారు.

సంపులో కార్మికుడి మృతదేహం లభ్యం

పటాన్‌చెరు రూరల్, మే 8 : పాటి గ్రామంలోని ఒక వెంచర్‌లో సంపులో భవన నిర్మాణ కార్మికుడి మృతదేహం లభ్యమైంది. పటాన్‌చెరు మండలం పాటిలో ధర్మేంద్ర దేబాషిశ్ జాట్‌పెలే (29) మృతదేహాన్ని స్థానికులకు చూసి బీడీఎల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. గురువారం బీడీఎల్ సీఐ స్వామిగౌడ్ కేసు వివరాలు వెల్లడించారు. మహారాష్ట్ర నుంచి 15 రోజుల కింద బతుకుదెరువు కోసం ధర్మేంద్ర దేబాషిశ్ జాట్ పెలే పటాన్‌చెరు మండలం పాటి గ్రామానికి వ చ్చాడు. గ్రామంలోని సెంట్రింగ్ కాంట్రాక్టర్ సంతోష్ వద్ద పనిచేస్తూ వారి వద్దనే ఆశ్రయం పొందాడు. ఈ నెల 5న అతడు కనిపించకుం డా పోయాడు. బుధవారం అయోధ్య వెంచర్‌లో నిర్మాణంలో ఉన్న విల్లా పక్కన నిండి ఉన్న సంపు నీటిలో ధర్మేంద్ర మృతదేహం కనిపించింది. సమాచారం మేరకు వారి కు టుంబ సభ్యులు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంచర్ యజమాన్యం నిర్లక్ష్యంగా సంపును ఒపెన్‌గా పెట్టడంతోనే నీటిలో మునిగి ధర్మేంద్ర దేబాషిశ్ మృతిచెందాడని ఆరోపించారు. అయోధ్య వెంచర్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు బొంతపల్లిలో రైతు రిజిస్ట్రేషన్ క్యాంపు

గుమ్మడిదల, మే 8 : రైతు గుర్తింపు కోసం రిజిస్ట్రేషన్ క్యాంపును నిర్వహిస్తున్నామని మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. శుక్రవారం బొంతపల్లి మున్సిపాలిటి వార్డు ఉదయం 11 గంటలకు రైతులు బొంతపల్లి మున్సిపల్ వార్డు కార్యాలయానికి రావాలన్నారు. వచ్చే రైతులు పట్టపాసు పుస్తకం, ఆధార్‌లింక్ ఉన్న ఫోన్ తీసుకోని రావాలని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రెండు బైక్‌లు ఢీ ..

ఒకరి మృతి, ఇద్దరికి తీవ్రగాయాలు

నారాయణఖేడ్, మే 8 : బైక్‌ను మరో బైక్ వెనుక నుంచి ఢీకొట్టడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం నారాయణఖేడ్ మండలం నాగాపూర్ శివారులో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని అబ్బెంద ఏఈవోగా పని చేస్తున్న సురేశ్, నాగాపూర్ తండాకు చెందిన భిక్యానాయక్‌లు బైక్‌పై నారాయణఖేడ్‌కు వెళ్తుండగా సీతారాంతండాకు చెందిన కాశీరాం బైక్‌పై అతివేగంగా వస్తూ ఏఈవో సురేశ్ బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టడంతో బైక్‌పై ఉన్న భిక్యానాయక్ (62) అక్కడికక్కడే మృతి చెందాడు. ఏఈవో సురేశ్, కాశీరాంలకు తీవ్ర గాయాలు కావడంతో నారాయణఖేడ్ ఏరియా దవాఖానకు తరలించారు. వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపన

చింతల్‌ఘాట్‌లో ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేస్తున్న భక్తులు

కోహీర్, మే 8 : మండలంలోని చింతల్‌ఘాట్‌లో దుర్గాభవానీ ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం దుర్గాభవా నీ, ఊరడమ్మ, ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేశారు. పున:నిర్మించిన దుర్గా భవాని దేవాలయంలో దేవతామూర్తుల విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. వేడుకల సందర్భంగా శుక్రవారం ఉదయం పది గంటలకు అమ్మవారికి బోనాలను సమర్పిస్తామని, ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందజేస్తామని తెలిపారు. ఉత్సవాల్లో మల్లన్నపాటిల్, మధుకర్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి, బస్వరాజ్, సంగన్న, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీ తనిఖీ

పుల్కల్, మే 8 : మండల కేంద్రమైన పుల్కల్‌లోని స్మరణ సాయి భారత్ గ్యాస్ ఏజెన్సీని పౌర సరఫరాల శాఖ అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. జిల్లా పౌర సరఫరాల శాఖ డిప్యూటటీ తహసీల్దార్లు స్వరూప, మహ్మద్ సాజిద్దీన్ గ్యాస్ ఏజెన్సీలో రికార్డులను పరిశీలించారు. ఎల్పీజీ సిలిండర్లతో పాటు ఇతరాత్ర సమాచారానిన ఆఫీస్‌లో బోర్డుపై డిస్‌ప్లే చేయడం లేదని, ప్రతి నెలా జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో సమర్పించాల్సిన సీ ఫామ్‌ను అందజేయడం లేదన్నారు. వినియోగ దారులకు ఎలాంటి ఇబ్బందులు తెలత్తకుండా ఎల్‌పీజీ సిలిండర్లు అందజేయాలని నిర్వాహకులకు సూచించారు.

ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న జైపాల్‌నాయక్

చౌటకూర్, మే 8 : మండలంలోని బొమ్మారెడ్డిగూడెం గిరిజన తండాలో ఓ నిరుపేద అమ్మాయి వివాహానికి గిరిజన సంక్షేమ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు, సీడీసీ మాజీ డైరెక్టర్ జైపాల్ నాయక్ ఆర్థిక సాయం ప్రకటించారు. టీఆర్‌జీ నాయక్ ఫౌండేషన్ తరపున రూ.5,016 నగదు ఆర్థిక సాయాన్ని అందజేశారు. రవీందర్ నాయక్ రిటైర్డ్ ఉద్యోగి ఖోలా రంగారావు, సర్వన్‌నాయక్, రాజేందర్, కిషన్, రవి, సురేశ్, అకేశ్, చందు పాల్గొన్నారు.

'నమస్తే' కథనాలపై అధికారుల స్పందన

మునిపల్లి,మే 8 : ఎంపీడీవో అక్రమాలపై వస్తున్న కథనాలకు ఎట్టకేలకు జిల్లా యంత్రాంగం కదిలింది. నేడు మునిపల్లి ఎంపీడీవోపై విచారణకు సంగారెడ్డి జిల్లా జడ్పీ సీఈవో రానున్నట్లు మండల పరిషత్ అధికారులు తెలిపారు. మునిపల్లి మండలాభివృద్ధి అధికారి హరినందన్ రావు పంచాయతీ కార్యదర్శుల వద్ద 'పైసా వసూల్ అనే కథనం'పై జిల్లా అధికారులు స్పందించి నేడు విచారణకు రానున్నారు. జిల్లా అధికారులు వస్తున్నట్లు ముందుగానే గ్రహించిన మునిపల్లి ఎంపీడీవో హూటహూటిన మండల పంచాయతీ కార్యదర్శులతో గురువారం సమావేశం నిర్వహించారు. పంచా